

"సావిత్రీ! నువ్వూ, పిల్లలూ రిక్షామీద ఇంటికి వెళ్ళిపోండి. నేను వెనకాలే వస్తాను" అంటూన్న భర్తని విస్తుబోయి చూసింది సావిత్రి.

చీకటిపడిందంటేచాలు—ఇది ఎంత నగరమైనా, ఆడదాని మాన ప్రాణాలకు రక్షణలేదే. వెంట మగవాళ్ళున్నా లక్ష్యపెట్టక, ఆడవాళ్ళను ఈలవేసి, గోలచేసే ప్రబుద్ధులుంటారు. స్వంత భార్యతో సినిమాచూసి, రాత్రి యింటికివెళ్తూన్న భర్తని 'ఎవ రైని లేపుకుపోతున్నావు, నడు బేసేషన్‌కి' అంటూ నిందీసి, ఆడమనిషివైపు తొంగిచూస్తూ రభసచేసే 'రక్షకభటు'లుంటారు....ఇటువంటి నగరంలో....రాత్రివేళ....చిన్నపిల్లలతో....

"మళ్ళీ మీరు ఆగిపోవడం దేనికండీ? కలిసేపోదాం. పదవుతోందికదా—ఇంకా ఏం తిరుగుతారు?" ఈరోజు భర్తచూపించిన ప్రేమకి, భార్యగా స్వతంత్రం తీసుకుని అంది సావిత్రి.

"నోర్ముయ్—చనువిస్తే చంక ఎక్కేస్తావు ఇడియట్. మారుమాటలేకుండా పిల్లల్తో కొంపకు తగలండు త్వరగా. దేభ్యం మొహం నువ్వూ. అటుయిటు పిచ్చిపిచ్చి తిరుగుళ్ళు తిరిగినట్లు తెలిస్తే నరికి పోగులెడతాను"—నడిరోడ్డు, నలుగురూ వింటూగనే యింగితం కూడా మరిచిపోయి, కంయ్ మన్నాడు విశ్వం.

విస్తుపోయింది సావిత్రి, భర్త ప్రవర్తనకి. సిగ్గుతో, ఎట్టబడ్డ ముఖంతో కుంచించుకు పోయింది.

తన్నుకొస్తూన్న దుఃఖాన్ని పళ్ళవెనక బిగపట్టింది.

భర్తఆజ్ఞ శిరసావహించి, రిక్షాలోకూలబడి, యింటికి ప్రయాణమయ్యింది ఇద్దరుపిల్లలతో.

కళ్ళి షాపుల దగ్గర్నుంచి కూతలు, రిక్షా పక్కగా మనిషికి రానుకుంటూ దూసుకుపోతూ ఈలలు, పిచ్చిపిచ్చి నవ్వులు, వెర్రిమొర్రి చూపులు.....ఊహించినవే కావడంతో అనుభవించడం మరీ కష్టసాధ్యం కావడంలేదు. దారిప్రక్క ఊరకుక్కసైతం తనవైపుచూస్తూ వింతగా మొరుగుతోంది. రిక్షా నిర్లక్ష్యంగా నడుస్తోంది.

ఒళ్ళో బాబుని, ప్రక్కన పాపని కూర్చోబెట్టుకుని, శూన్యంలోకి నిర్లిప్తంగా చూస్తూ ప్రయాణిస్తోంది సావిత్రి—

సాయంత్రం అయిదు గంటలకి ఎన్నడూ లేని హుషారుతో యింటికివస్తూనే, "సావిత్రీ-నువ్వూ పిల్లలూ చక్కగా తయారవ్వండి. మనం సినిమాకెళ్తున్నాం" అన్న భర్తమాటలు కోటి వీణానాదాలై ఆమె గుండెల్లో ప్రోగాయి. ఆనందాశ్చర్యాలనుంచి తేరుకోవడానికి చాలాసేపే పట్టింది.

తను మరిచేపోయింది—ఈరోజు తమ పెళ్ళిరోజుట

భర్తకు గుర్తుండి, తమని సినిమాకి తీసుకువెళ్ళడానికి అయిదింటికే యింటికి రావడం మరో ప్రపంచవింత

క్షణం వృధాచెయ్యకుండా చకచకా పిల్లల్ని ముత్యాల్లా తయారుచేసి, తనూముస్తాబయ్యింది.

బాబుని ఎత్తుకుని, "బయల్దేరండం"టూ హుందాగా, అందంగా ఆజ్ఞాపించాడు విశ్వం.

"ఏమండీ, ఓ అరగంట టైముంటే అన్నం పడేసి, వేపుడుముక్కలు వేయించి వచ్చేస్తానండి. ఏంలేదు—రాత్రి మనం వచ్చాక పిల్లలూ మనంకూడా మాంచిఆకలిమీదుంటాం. అప్పుడు నంట మొదలుపెట్టాలంటే కష్టమవుతుంది"

"ఓసి పిచ్చిమొహమా! 'పండగపూటా పాతమొగుడేనా' అని. ఈరోజూ యింట్లో భోజనమే! సినిమా అవ్వగానే, మీకు సిద్ధార్థలో నార్త్ ఇండియన్ ఫుడ్ పెట్టిస్తానివాళ ఫ్రైడ్‌రైస్, పాలక్‌పన్నీర్, క్రిస్పీ రోల్స్, మిక్స్‌డ్ వెజిటబుల్స్.....ఒకటేవిటి, మీరు తినగలిగినన్ని తిందురుగాని, కమాన్, హర్రీ అప్..."

—వెర్రి ఆనందం పురకలేసింది సావిత్రిలో.

ఆ ఆనందంలో కళ్లుమూస్తే జన్మధన్య మన్నంత ఆనందం

ఇంటికి తాళంవేసి, గేటుదాటి బయటకు వచ్చేసరికి, ఆటోని పిలిచి, భార్యాపిల్లల్ని ఎక్కమన్నాడు విశ్వం.

బాబు పుట్టాక ఎక్కుతూన్న మొట్టమొదటి ఆటో.

దార్లో పూలదుకాణం దగ్గర ఆపి, నాలుగు మూర్ల మల్లెలదండకొన్నాడు భార్యకి, పాపకి.

హాలుముందాగింది ఆటో.

హాలుముందున్న సినిమా పోస్టర్లుచూసి, నిరుత్సాహం ప్రకటించింది సావిత్రి, "ఎమండీ—వేరే సినిమాకి వెళ్దాం ఇదంత బాగుండదేమో" అంటూ. ఎందుకో ఆమెకు ఆ సినిమా చూడటం సుతరామూ యిష్టమున్నట్లుగా లేదు.

"వేరేవి అస్సలు బాగులేవుట. బావుంటుందనా సినిమాకి వెళ్ళడం! ఏదో కాలక్షేపానికిగానీ" అంటూ ముకింగువైపు నడిచి, బాల్కనీకి టిక్కెట్లు తీసుకున్నాడు. హాల్లో తినడానికి

రోజూ అలవాటయినదే అయినా, ఈరోజు కలిగిన వూహించని పంతోషం కారణంగా, ఒంటరితనం భయంకరంగా వుంది. కొంపతీసి నిజం గ్రహించలేదుగదా అనే క్రొత్త భయం గుండెల్ని వూపేస్తోంది గ్రహించడమే జరిగితే తన అంతు చూస్తాడు మరి పిల్లల గతి!?



రెండు ఓవ్స్ ప్యాకెట్లూ, రెండు బిస్కట్ ప్యాకెట్లూ కొన్నాడు.

ఎన్నడూ ఎరుగని మెత్తటి సీటుమీద జార్లబడి కూర్చుని, సంతోషంగా ఎగుడు తోంది పావ. భార్య భుజంమీదుగా చెయ్యివేసి కూర్చుని, మధ్యమధ్యలో జోక్స్ విసురుతూ. సినిమా చూస్తున్నాడు విశ్వం. ఇంటర్వెల్ వరకూ అలాగే ఆనందంగా గడిచిపోయింది. ఇంటర్వెల్‌లో భార్యాపిల్లలకి కూల్‌డ్రింక్స్ యిప్పించాడు కూడా. అదే సంతోషంలో ఆరోజు పూర్తిగా గడిచిపోతే, సావిత్రిజన్మ ధన్యమయిన్లే కాని ఆరాత్ర ఆమెముఖాన్న లేదు—

తెలుగు సినిమాలకి మాంచి కమ్మర్షియల్ పాయింట్ 'హీరోయిన్ స్నానఘట్టం' మొదలయ్యింది

చటుక్కున కళ్ళుదించుకుంది సావిత్రి

హీరోయిన్ కూనిరాగంతీస్తూ. బట్టలొక్కటొక్కటే విప్పిపడేస్తోంది.

అప్రయత్నంగానే పయిట భుజంమీదుగా లాక్కుంది సావిత్రి. ఆమె గుండెచప్పుడు చెవుల్లో ప్రతిధ్వనిస్తోంది.

సీట్లో పద్దుకుని కూర్చుని, గుడ్లప్పగించి, ఊపిరి బిగపట్టి చూస్తున్నాడు విశ్వం పిల్లలి దృష్టిని తెరమీదనుంచి తనవైపు తిప్పుకోవడానికి బిస్కట్ ప్యాకెట్ విప్పింది సావిత్రి.

అయిదు నిముషాలపాటు సాగింది హీరోయిన్ కొంభయి శాతం శరీరం నగ్నంగా జరిపిన జలక్రీడల ఘట్టం. చాలామంది 'ఈ ఒక్క సీనూ చాలు గురూ—డబ్బులు గిట్టుబాటయిపోతాయి' అనుకునేసీను.

అప్పట్నుంచీ ఒక్కమాటకూడా మాట్లాడలేదు విశ్వం. పలకరించినా పలకలేదు. అన్యమనస్కంగా కూర్చుండిపోయాడు సినిమా అయ్యాక తననొక్కర్తినీ పిల్లలతో యింటికి

పొమ్మన్నాడు. క్రొత్తభయం అంకురించింది సావిత్రి మనస్సులో—నిజం కనిపెట్టేశాడా అనే భయం—

....

పిల్లలకోసమేనా తప్పదు కాబట్టి, అన్నం వండి, వాళ్ళకు పెట్టి. నిద్రపుచ్చింది లైటు ఆర్పేసి. గుమ్మందగ్గర చతికిలబడి, తలుపుకి ఆనుకుని, మోకాళ్ళమీద గడ్డం ఆన్చుకుని. గేటువైపు చూస్తూ కూర్చుంది సావిత్రి.

ప్రక్కింటివాళ్ళకూడా వూళ్ళోలేరు.

రోజూ ఆలవాటయినదే అయినా, ఈరోజు కలిగిన వూహించని సంతోషం కారణంగా, ఒంటరితనం భయంకరంగావుంది. 'కొంపతీసి నిజం గ్రహించలేదుగదా అనే క్రొత్తభయం గుండెల్ని వూపేస్తోంది. గ్రహించడమేజరిగితే తన అంతు చూస్తాడు....మరి పిల్లలగతి ?!!

గడిచిన గంట సమయం ఓ యుగంలా వుంది.

చీమ చిటుక్కుమన్నా భయంగావుంది

ఇంతలో వూహించని పరిణామం—

చల్లనిగాలి, ఆపైన టపటపమంటూ చినుకులు,

కొద్దినిముషాల్లోనే ఉరుములు, మెరుపులతో హోరున వర్షం. చుట్టుప్రక్కల వెలుగుతూన్న దీపాలు టక్కున కళ్ళు మూసుకున్నాయి—కరెంటుపోయింది. చీకటి గాఢాంధకారం హోరున కురుస్తూన్న వర్షం ధ్వని తప్ప. కళ్ళకు ఏమీ కనిపించడంలేదు. తనకేదో ఘోర అన్యాయం జరిగిపోతున్నట్లు గేటు అవతల మోకాళ్ళలోతు గొంతెత్తి హృదయవిదారకంగా ఏడుస్తోంది. యముడు జారవిడిచిన పాశంలావుంది తెగి వ్రేళ్ళాడుతూన్న కరెంటు తీగ—

తడుముకుంటూ లోపలకువెళ్ళి. హరికేన్ లాంతర్ వెలిగించి, బల్లక్రింద పెట్టివచ్చి చేతులు కట్టుకుని నుంచుని, భర్త గురించిన ఆలోచనలోపడింది మళ్ళీ—

తను పియుసి చదువుతూన్న రోజులవి.

యవ్వనంలోకి అడుగుపెట్టిన తొలిరోజులు మగవాసన అంటేనే గమ్మత్తనిపించే రోజులు అమ్మానాన్నలకు తెలియకుండా అబ్బాయిలతో కబుర్లు చెప్పడం, లవ్‌లెటర్స్ రాసుకోవడం గొప్పతనం అనుకునేరోజులు

ఆరోజుల్లో ఎదురింటి మేడమీద గదిలో అద్దెకు వుండేవాడు విశ్వం.

పెద అందం కాకపోయినా మంచి ఆకర్షణ వుండేది విశ్వంలో ముఖ్యంగా తల్లి శాపనార్థాల వేడిని అతగాడి చల్లటి మాటలే చల్లార్చేవి. దాంతో అతనివైపు తనకు తెలియకుండానే ఆకర్షితమయిపోయింది తను. తన అంగాగాన్నీ వర్ణిస్తూ కవిత్వాలు వ్రాసాడతను ఆ కవిత్వాలు కేవలం కల్పనలు కావనీ, నిజమని నిరూపిస్తానని తనని మొహమ్మాటపెట్టి చూటలాగారడీతో బంధించి, మూగదానిని, అశక్తురాలిని చేసి, ఒక్కొక్క ఆచ్ఛాదనా తొలగిస్తూ, అంగానికోపద్యం చొప్పున చెప్పి తనని తన్మయురాలిని చేస్తూ, పూర్తిగాలోబరుచుకున్నాడు. ఆపైన తనని తీసుకుని ఆ వూరు నుంచి 'లేచిపోయాడు' గుళ్లో పెళ్ళి చేసుకున్నాడు.

సన్నబడాలంటే ?

లావుగా తయారైంది లావణ్య. ఓరోజు డాక్టర్ దగ్గరకు వెళ్ళింది

"డాక్టర్, లావు తగ్గాలంటే ఏం చేయాలి ?" అడిగింది

"రొట్టె తినాలి" అన్నాడు డాక్టర్

"అయితే డాక్టర్, అన్నానికి ముందు ఎన్ని తినాలి ? తర్వాత ఎన్ని తినాలి ?" సీరియస్‌గా అడిగింది లావణ్య

—టి భ్రమరాంబ (హైద్రాబాద్)

ఆతర్వాత ఒక సంవత్సరం వరకు పువ్వుల్లోపెట్టి పూజించాడు. అజంతా ఎల్లోరా తోటీ, రవివర్మ అపూర్వ సృష్టిలతోటీ తనకి పోటీకి నిలబెట్టాడు.

సంవత్సరం తిరిగేసరికి, పాపపుట్టినప్పట్నుంచీ తనమీద కొద్దిగా మోజు తగ్గింది అతనికి.

రెండు సంవత్సరాలు గడిచేసరికి తిట్టడం ప్రారంభించాడు.

మరో సంవత్సరానికి తాగుడు అలవాటయ్యింది. ఇతర తిరుగుళ్ళు ప్రారంభమయ్యాయి. ఆ ఏడే బాబు పుట్టాడు.

గత ఏడాదిగా తనంటేనే అసహ్యించుకుంటున్నాడు. ఇరవై ఏళ్ళున్నా నిండని తనని పిల్లల్ని పెంచే ఆడమనిషిగా మాత్రం చూస్తాడు. వీలయినంత చులకన చేస్తాడు, హేళన చేస్తాడు. తిండి దండగంటాడు, తిడ్తాడు, స్టైకంలో వున్నప్పుడు కొడ్తాడు. జీతం తన చేతికి పైసా యివ్వడు తన ఒంటి మీది నగలన్నీ కొచుకున్నాడు. ఇంట్లో సామాన్లొక్కక్కటే తెగనమ్మాడు, తనంటె అస్సలు మోజు లేదిప్పుడు....మరలాంటివాడు ఈరోజు ఎందుకంత వింత ఆనందంగా కనిపించాడు?!!....అంతలోనే మళ్ళీ ఎందుకు తన పద్ధతిలోకి మారిపోయాడు?....నిజంగానే నిజం గ్రహించేశాడా?!!....

"ఏ మొగుడి కొసం ఎదురు చూస్తున్నావే గుమ్మంలో?"

—ఉలిక్కిపడి, వర్తమానంలోకి హుటాహుటిగా వస్తూ, తూలింది సావిత్రి.

"ఊ....ఏవిటలా తూల్తున్నావు? ఊ....? తాగావా?" మత్తుగా రాగిన విశ్వం, ద్వార



పాస్

బస్సు రద్దీగా వుంది.

కండక్టర్ హడావుడిగా టిక్కెట్లు ఇస్తున్నాడు. ఆ బస్సులో స్కూలు పిల్లలు చాలా మంది వున్నారు.

ఓ స్కూలు పిల్లని టిక్కెట్ అడిగాడు కండక్టరు

"పాస్...." అంది ఆ పిల్ల

"పాస్ అయితే స్వీట్లు ఎప్పుడు తిని పిస్తావు?" అడిగాడు కండక్టర్

—టి. భ్రమరాంబ (హైదరాబాద్)

బిందాల్ని రెండు చేతుల్తోను ఊతకోసం పట్టుకుని, ముందుకు వంగి, వంకర నోటితో ఆడుగుతున్నాడు. వానలో తడిసి ముద్దయి వున్నాడు.

పుట్టెడు దుఃఖం వచ్చింది సావిత్రికి.

ఈ రోజు కూడా తాగాలా?

తాగిన భర్తని చూడటం తనకేం కొత్త కాదు.

కాని, ఈ రోజు సాయంత్రంలాగ అతగాడు ప్రవర్తించడం చాలా కొత్తగా అనిపించింది పెళ్ళయిన కొత్తరోజులు గుర్తు కొచ్చాయి మనసు పురివిప్పి నాట్యం చేసింది. తనంటే యిష్టం లేనప్పుడు, తాగుడుని ఒక్క రోజన్నా విడవలేనప్పుడు అంతటి ఆనందం తనకు ఎందుకు కలిగించినట్లు—తన హృదయాన్ని గానుగలోపెట్టి పిండి చెయ్యాలనే తలంపు కాకపోతే—

"అలా దేభ్యం మొహంతో చూస్తావేమే ముండా—స్విచ్చి వెయ్యి. చీకటిగా లేదూ," అంతకుమించి ఆగలేనంతగా కేక పెట్టాడు. పడకుండా చిలనొక్కుకుంటూ.

"కరెంటు పోయిందండీ" మూతిలోంచి వచ్చింది జవాబు

వికటంగా నవ్వాడు విశ్వం.

"పో యి ం దా?.... లేచిపోయిందా?.... నువ్వూ లేచిపోకపోయావా?"

"రండి లోపలికి"

జబ్బ పట్టుకుని నడిపించుకువెళ్ళి, మంచం మీద కూర్చోపెట్టి, పయిట చెరగుతో తంతుదవ సాగింది. ఆమెని ఒక్కతోపుతోసి, మంచం మీద వెల్లకిలాపడ్డాడు.

"కొంచెం మజ్జిగా అన్నం తిందురుగాని, అప్పుడే నిద్రపోకండి" అంటూ వంటింటి లోకి వడుగెత్తింది.

"మజ్జిగ అన్నం వద్దే చవట పీనుగా—మత్తు కాస్తా దిగిపోతుంది." కేకపెట్టాడు తల అడ్డంగా తిప్పుతూ. అటూయిటూ దొర్లుతూ పిచ్చిపిచ్చి కూతలు కూస్తున్నాడు.

"లేవండి—కొంచెం ఎంగిలి పడండి" అంటూ ఒక చేత్తో కంచం పట్టుకుని, మరో చేతిని ఆసరాయిచ్చి, భర్తని పైకిలేపి, కూర్చో బెట్టింది.

లేచినట్టే లేచి, ఒక్క దెబ్బ కొట్టాడు కంచాన్ని. అది రివ్వునపోయి యింటి కప్పుకి తగిలి, పెద్ద శబ్దం చేస్తూ నేల రాకింది. అన్నం సావిత్రి మొహంమీద, గదంతా చిమ్మింది. కంచంపడ్డ ధ్వనికి పిల్లలిద్దరూ మేల్కొని, గట్టిగా ఏడుపు లంఖించుకున్నారు.

"నోర్ముయ్యమను ఆపీనుగుల్ని. లేకపోతే నిన్నూ, వాళ్ళనీ కూడా నరికి పోగులెడ్తాను"—పేర్చేగిన విచ్చల విడి తనం.

కొంగుతో మొహం తుడుచుకుని, పిల్లల్ని బుజ్జగించి, నిద్రపుచ్చి, నెమ్మదిగా భర్త ప్రక్కనే కూర్చొని, "ఏమండీ—మీరసలు ఎందుకంత అనందంగా మమ్మల్ని సినిమాకి తీసుకెళ్ళారు? మధ్యలో మీ అంతట మీరే ఎందుకంత కోపంగా మారిపోయారు? చెప్పండి.... నేనేమన్నా తప్పుగా ప్రవర్తించానా?...." దుఃఖాన్ని ఆపుకోవడానికి ఆమె చేసిన ప్రయత్నం విఫలమయ్యింది. జవాబుని ఆశించే ప్రశ్నించినా, అతను నిజాన్నిగ్రహించి యిచ్చిన జవాబియితే అది తనని నిలువునా చీల్చేస్తుందనే భయమూ వుంది.

తీపి పాదేస్తూ, తేలిగా నవ్వాడు విశ్వం—

"పిచ్చిముండా....నేను....నీకు....నా మూడ్స్ ఎప్పుడెలా వుంటాయో కారణాలు కూడా చెప్పాలంటే? నువ్వేమన్నా అప్సరసవూ, అసూర్యంపశ్యవా? ఆ అందం అంతా ఎప్పుడో పోయింది. ఆపెర్సనాలిటీ 'హుష్‌కాకి' అయిపోయింది. అసలు....ముందు నేనా పక్కనుంచి. నీకెందుకు చెప్తానూ....చెప్పను. చెప్తే సినిమాలో హీరోయిన్ వుందిచూడు. వాళ్ళకి చెప్తాను—దానికయినా పూరికే చెప్పను. అది స్నానం చేస్తున్నప్పుడు వుంది చూడు....పాలరాతి బొమ్మలా....అజంతా శిల్పంలా....అదాదాపోహం అనిపించేంత అందమైన పెర్సనాలిటీతో కనిపించినప్పుడు దానికే చెప్తాను....ఆ అందం, ఆ చక్కని ఒంపులు ఇవ్వా జన్మలో నీకు రావే పిచ్చిముండా....ఆ శరీరం చూసి మనసు పాడయిపోయింది....అందుకనే పూటుగా మందేసుకుని, సెకండ్‌షో టిక్కట్టు కొనుక్కొచ్చి, ఆ సీనొక్కటే మళ్ళీ చూసి వస్తూన్నా....ఆసీను రోజూచూస్తాను....డబ్బులుంటే ఆ సీను కొనేసుకునేవాణ్ణి...."

తర్వాత మాటలు వినిపించుకోలేదు సావిత్రి. విషయం అర్థమయ్యింది. 'నిజం తెలియ లేదన్నమాట. అమ్మయ్య' అని నిట్టూర్చింది.

విశ్వం మంచంమీదవాలి, మత్తుగా పేలూనే, నిద్రకు ఉపక్రమిస్తున్నాడు.

యాంత్రికంగా లేచింది సావిత్రి

గుమ్మంవైపు అడుగులేసింది.

తలుపులు గడియపెట్టి, వెనక్కు తిరిగింది. భర్తవైపు జాలిగా చూసింది—

శ్రీకవితా వారి నూతన ప్రచురణలు
ఆంధ్రుల అభిమాన రచయిత(త్రు)ల నవలలు, వెలువడినవి

ఆదర్శాలు....మిథ్యనీవేవి 15.00
(జోలి ఉష్ణస్సుకి మైమరచి ప్రనుకోని మిడుష్ణస్సును అందుకోలేక తికమకయైన ఓ అందాల సుందరి కథ)

అమరప్రేమ....కొకొనికమల 6.00
(నేమ్మవేరు-పెళ్ళవేరు-మనసువేరు-మమతవేరు ప్రణయజీవితానికి కొత్త అర్థమిచ్చినదే ఈనవల)

పెద్దక్క.....సోమంచిరామం 11.00
(జయశ్రీసీరియస్) ఇదిచంతకథకాదు ఇవ్వాళ్టి సంఘంలోనూ చాలామంది స్త్రీలగాథలే ఈనవల)

చిట్టిబాబు అపూర్వంగా చిత్రించిన నవలలు
సూర్యకాంతి.... చిట్టిబాబు 10.00
(పబుగు పెన్సిలంగోదరిలా సాగే చిత్రమరణాంతయ్ర సూర్యకాంతి)

అనుభవం..... చిట్టిబాబు 10.00
(పెళ్ళయిన పదుగురైళ్ళ బరబరా చకచకా మిమ్ముల్ని గిలిగింతలు పెట్టేనవల)

మీకు కావలసిన పుస్తకాలు ధరలో 1/4 తగ్గించి M.O. చేసిన తిరుగుపోయికే V.P.P.లో పంపగలము

శ్రీకవితా పబ్లికేషన్స్ మూలాజియం రోడ్డు విజయవాడ-2

నవలా రచయిత(త్రు)లకు

అపూర్వ అవకాశం

ప్రేమ, పెళ్ళి, ఆవేదన లాంటి సెంట్‌మెంట్స్‌తో కూడిన
నవలంకి గుడ్‌బై చెబుతూ

కొత్తదనం వున్న రచనలని ఆంధ్రభూమి
సచిత్ర వారపత్రిక ప్రోత్సహించడం అందరికీ తెలుసు.

అలాంటి కొత్త నవలలు రాసే
రచయితలను, రచయిత్రులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో

(ఇంతవరకూ తెలుగు పత్రికా రంగంలో లేని)
ఒక సరికొత్త ప్రోత్సాహ పథకం
ప్రవేశపెడుతున్నది

రచయిత/త్రి తాను ఎన్నుకున్న కథావస్తువుకు
సరిపడు వివరాలు సేకరించడానికి ఏయే ప్రదేశాలు తిరగాలి?
దానికయ్యే సుమారు ఖర్చు ఎంత? మొదలైన
వివరాలు రాస్తూ- దానితోపాటు ఆ నవల ఒక పేజీకి
మించకుండా (సినాప్సిస్) కవరులో పెట్టి
ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక,
6, పరాజినిదేవి రోడ్, సికింద్రాబాద్ -500003 కి పంపించాలి.

కథావస్తువు మాకు నచ్చినట్టయితే
రచయిత/త్రి తో మేము సంప్రదించుతాం.

ఈ మంచి అవకాశాన్ని రచయిత/త్రులు
సద్వినియోగం చేసుకోగోర్తాము—

—ఎడిటర్

వగం

"అదేమిటే వంట వగంలోనే మూగించేసి వచ్చి కూడుఎన్నాపు?" ఆశ్చర్యంగా అడిగాడు రంగనాథం, భార్యని.

"మిగతాది వచ్చేవారం చేస్తా" అంది కళ్ళజోడు సర్దుకుంటూ పీరియడ్ రవయిత్రి శిష్య

—శ్రీమతి ఎమ్. రమణి (విజ్ఞాన)

"రోజూతింటే పదార్థాన్నమయినా చేదు గానే వుంటుంది. దొరక్క దొరికిన పొద్దుగింటి పుల్లకూర అమృతంలా వుంటుంది. స్వంత భార్య సంగతి అంతే-"

"ఇంట్లో ఖర్చులకి మీ జీతం ఒక్కపైసా కూడా యివ్వక, వేళకి భోజనానికి మాత్రం యింటికి మీరు చేదుతూంటే, వానగడి సాహాను మీ క్రాగుడికే మీరు ఖర్చుచేసేస్తే- ఏ వుద్యోగం లేనినేను ఈ సంసారాన్ని ఎలా ఈదుతున్నానుకున్నారు? పిల్లల కోసమయినా నేను ప్రతకవలసిన అవసరంవుంది కదా-"

"సినిమాలో హీరోయిన్లు నగ్నంగా కనిపించవలసిన స్నానఘట్టాలు మొదలైనసీన్లలో. సరైన ఆకారంలేని వాళ్ళ శరీరాలు అందుకు పనికి రావనిగాని వాళ్ళు అలానటించడానికి అంగీకరించకగాని, ఛాన్సులను ఆసరికి వుప యోగిస్తారు డైరెక్టర్లు. ఫొటోగ్రఫీ ట్రిక్కులతో ఆ శరీరాలు ఆ హీరోయిన్లవేననే భ్రమ కలిగిస్తారు. ఈరోజు నువ్వు లొట్టలేస్తూ చూసిన ఆనున్న శరీరం, అందమయిన ఒంపు సొంపులున్న ఆ అజంతాసుందరి శరీరం-నీకు స్వంతమయివుండి, అనహ్యించబడుతూన్న ఈ అభాగ్యురాలి దీనయ్యా పిచ్చివాడా, ఇదిగోచూడు" అంటూ, ఒక్కొక్కదిక్కే విప్పిపడెసి, చేతుల్లో ముఖందాచుకుని, కటతెగిన గోదావరిలా కన్నీరుకారుస్తూ, కుప్పలా కూలిపోయింది సావిత్రి నగ్నంగా నిలవలేక.

హీరోయిన్ నగ్నశరీరాన్ని తలచుకుంటూ స్వప్నజగత్తులో, గాఢనిద్రలో వున్నాడు విశ్వం *